క్లుప్తంగా

తొలి మహిళా ఎస్సై !


కవిత

వేంసూరు: వేంసూరు ఎస్సైగా టి.కవిత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్నాళ్లు ఇక్కడ ఎస్సైగా ఉన్న ఎస్.వీరప్రసాద్‌ను ఖమ్మం టాస్క్‌ఫోర్స్‌కు, సత్తుపల్లి నుంచి కవితను వేంసూరుకు కేటాయించారు. ఈ నేపథ్యాన ఆమె విధుల్లో చేరారు. అయితే, వేంసూరులో 1920లోనే పోలీసుస్టేషన్ ఏర్పాటైనట్లు రికార్డులతో తెలుస్తోంది. అప్పటి నుంచి ఇప్పటివరకు మహిళా ఎస్సైను నియమించకపోగా, తొలిసారి కవిత బాధ్యతలు నిర్వర్తించనుండడం విశేషం.

ఉద్యోగులకు కౌన్సెలింగ్


కౌన్సెలింగ్ ఇస్తున్న జీఎం షాలెంరాజు

సత్తుపల్లిరూరల్: ఈ ఏడాది 60 మస్టర్లు అంతకన్న తక్కువగా విధులకు హాజరైన ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు మంగళవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో జీఎం షాలెంరాజు కౌన్సిలింగ్ నిర్వహించారు. విధులకు గైర్హాజర్‌తో కుటుంబానికి, సంస్థకు జరిగే నష్టాలను వివరించారు. ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణరాజు, డీజీఎం శివకేశవరావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింహారావు, డీజీఎం సోమశేఖర్, ఫిట్ సెక్రటరీలు, ప్రసాద్, నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

బోనకల్: మండలంలోని తూటికుంట్ల గ్రామంలో ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి సిఫారస్సుతో మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు కోటా రాంబాబు లబ్ధిదారులకు అందజేశారు. టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఆత్మాకమిటీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, నల్లమోతు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అనమోలు వెంకటేశ్వర్లు, కన్నేటి కృష్ణ, బోయినపల్లి మురళి, సాదినేని రాంబాబు పాల్గొన్నారు.

నూతన కల్వర్టు నిర్మించాలి

మధిర: మధిర పట్టణంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నూతన కల్వర్టు నిర్మించాలని కోరుతూ స్థానిక 18వ డివిజన్ లడక బజార్ ప్రజలు కోరారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సంపత్ కుమార్‌కు వినతిపత్రం అందజేసి వారు మాట్లాడుతూ.. రైల్వే 3వ లైన్ నిర్మాణంతో కల్వర్టు వెడల్పు తగ్గిందని, దీనివల్ల వర్షపు నీరు జనావాసాలపైకి వస్తుందన్నారు. ఈ సమస్యపై కమిషనర్ స్పందిస్తూ నివాస ప్రాంతాలు వరద ముంపునకు గురికాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. హనీఫా, బేగం, జాన్ బీ, కాసిం బీ, మరియమ్మ తదితరులు ఉన్నారు.

యోగాపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శ్రీనివాస్ నాయక్

పెనుబల్లి: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మంగళవారం పెనుబల్లి హోమియోపతి డాక్టర్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో లంకాసాగర్ పీహెచ్‌సీలో, వీయంబంజర్ గ్రామంలో యోగాపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ నాయక్, బి.నాగేశ్వరరావు, అలేఖ్య, బేగం రాణి, శిరీష, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తల్లాడలో..


అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

తల్లాడ: తల్లాడ హోమియోపతి ఆస్పత్రి డాక్టరు నీలిమ ఆధ్వర్యంలో మంగళవారం పదో అంతర్జాతీయ యోగా దినోత్సవంపై స్థానిక రైతువేదికలో అవగాహన కల్పించారు. హోమియో వైద్యాధికారి నీలిమ మాట్లాడారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు జీవన శైలిలో మార్పుల వల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్‌వైజర్ భాస్కర్, పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, శ్రీదేవి, గౌతమి, జాన్సీబీ, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు సన్మానం

తల్లాడ: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం తల్లాడ పోలీస్‌స్టేషన్ నుంచి ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన కానిస్టేబుల్ బాలాజీ నాయక్‌ను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి.కొండల్‌రావు, క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు, కర్నాటి లక్ష్మారెడ్డి, దారా శ్రీనువాసరావు, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, అనుమోలు సర్వేశ్వర్‌రావు, కటికి వెంకటేశ్వరరావు, శీలం వెంకట్‌రెడ్డి, కోడూరి నాగేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, దుండేటి వీరారెడ్డి పాల్గొన్నారు.

సాగుకు సన్నద్ధం

- ఊసేలేని పంట రుణాలు
- విత్తనాలు, ఎరువులపై రైతుల ఆందోళన
- సాగు కష్టాలు తీర్చాలని రైతుల వినతి


దుక్కులు సిద్ధం చేసుకుంటున్న రైతు

చింతకాని: రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు అంచనా కంటే ముందే వస్తున్నట్లు వాతావరణ నిపుణులు చెబుతుండటంతో కోటి ఆశలతో రైతులు వానాకాలం సాగుకు సిద్ధమవుతున్నారు. పంటల సాగుకు రైతులు దుక్కులను సిద్ధం చేసుకుంటున్నారు. మండలంలోని రైతులు ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, వరి, మిరప, పెసర పంటలను సాగు చేస్తారు. గతేడాది పత్తి పంటను అధికంగా సాగు చేయగా వాతావరణ పరిస్థితులు, తెగుళ్ల ఉధృతితో పత్తి పంట దిగుబడులు పూర్తిగా తగ్గి తీవ్ర నష్టం వాటిల్లింది. అలాగే మొక్కజొన్న, పెసర పంటలను కూడా రైతులు అధికంగా సాగుచేశారు. పెసర సాగు అనుకూలంగా ఉన్నప్పటికీ పెసరకు మద్దతు ధర లేకపోయినప్పటికీ గతేడాది వచ్చిన నష్టాలను అధిగమించి రైతులు వానాకాలం పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు. గతేడాది వానాకాలం సీజన్‌లో పత్తి 19 వేల ఎకరాల్లో, మొక్కజొన్న 196, వరి 6,343, పెసర 6,196, మిరప 615 ఎకరాల్లో సాగు చేశారు. వానాకాలం సీజన్‌లో మొక్కజొన్నకు బదులుగా పత్తి, పెసర పంటల సాగు వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. దీంతో మండలంలో పత్తి, పెసర పంటల సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది. కంది పంటను వానాకాలంలో సాగుచేస్తే యాసంగి సీజన్‌లో మొక్కజొన్న పంట సాగుకు అనుకూలంగా ఉండదని మండల రైతులు కంది సాగుపై అంతగా శ్రద్ధ చూపటం లేదు. మండలంలో పత్తి, పెసర పంటల సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉండటంతో అందుకు అనుగుణంగానే విత్తనాలను అందుబాటులో ఉంచే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఎరువులు అందుబాటులో ఉండాలని..

కాంప్లెక్స్ ఎరువుల ధరలను ఎరువుల కంపెనీలు ప్రతీ ఏడాది పెంచుతూ ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ఏడాది ఎరువుల ధరలు ఏవిధంగా ఉంటాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏడాది పెరుగుతున్న ఎరువుల ధరలతో పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగి పంటల సాగు అంటేనే భయపడే పరిస్థితి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఉన్నటువంటి చింతకాని, నాగులవంచ సొసైటీల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలతో పాటుగా ఎరువులను కూడా అందుబాటులో ఉంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

రుణాలు అందించాలని వేడుకోలు

రైతుల పంట రుణాలు పూర్తిగా మాఫీ కాకపోవటంతో వానాకాలం సీజన్‌కు సంబంధించి పంట రుణాల ఊసే లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం సీజన్‌కు పంట రుణాలను తక్షణమే అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. వానాకాలం సాగుకు సిద్ధమవుతున్న తమకు సకాలంలో ఎరువులు, విత్తనాలతో పాటు పంట రుణాలను కూడా అందించి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలని రైతులు కోరుతున్నారు.

పనులు ప్రారంభం



కల్లూరురూరల్: మండలంలో ఖరీఫ్ సీజన్ పనులు రైతులు ప్రారంభించారు. ఈ మేరకు ఖరీఫ్ సీజన్ త్వరలో ప్రాంభం కానున్న దృష్ట్యా రైతులు తమ పొలాల్లో సేంద్రియ ఎరువులతో లక్ష్యాలు ప్రారంభించారు. మండలంలో అత్యధిక విస్తీర్ణంలో వరి సాగు చేయడానికి రైతులు మొగ్గు చూపుతున్నారు. సన్నధాన్యం రకానికి ప్రభుత్వం మంచి మద్దతు ధరతో పాటు బోనస్ కూడా చెల్లిస్తూ ఉండటంతో రైతులు వరి సాగుకే ఆసక్తి చూపిస్తున్నారు. జిల్లాలోని అత్యధికంగా కల్లూరు మండలంలోని 34వేల ఎకరాల విస్తీర్ణంలో వరిసాగు చేస్తున్నారు. వరిలో సన్నరకాలైన బీపీటీ 5204తో పాటు ఎస్ఎల్ఆర్, కర్నూలు సాంబ, ఎల్ఆర్ 126 రకాలు ఈ సారి పండించేందుకు రైతులు సమాయత్తమవుతున్నారు. వరి విత్తనాలు కొనుగోలుకు ఇతర ప్రాంతాలకు రైతులు వెళ్లి తెచ్చుకుంటున్నారు. ఇప్పటికే గ్రామాల్లో రైతులు సేంద్రియ ఎరువుల తోలకాలు ప్రారంభించారు. వర్షాలు కురుస్తుండటంతో పొలాలు దున్నుతున్నారు.

ముందస్తు దుక్కులతో ప్రయోజనం



ముందస్తు దుక్కులతో భూమిలో ప్యూపా దశలో ఉన్నటువంటి పురుగులు చనిపోతాయి. దీనితో వానాకాలంలో పంటలకు ఆశించే కీటకాల ఉధృతిని తగ్గించుకోవచ్చు. వానాకాలం సీజన్‌లో సాగుచేసే పంటలకు అనుగుణంగా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటాం. ఎరువులు, విత్తనాల విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం. – సోములపల్లి మానస, ఏఓ, చింతకాని

కొరత లేకుండా చూడాలి



అధికారులు వానాకాలం సీజన్‌లో సాగుచేసే పంటలకు విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలి. వరి, పెసర, మినుము వంటి విత్తనాలతో పాటుగా పత్తి విత్తనాలను కూడా సొసైటీల ద్వారా రైతులకు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. వానాకాలం సాగుకు పంట రుణాలను సకాలంలో అందించి రైతులను ఆదుకోవాలి. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి.

– నర్సింశెట్టి సతీష్, రైతు, మత్కేపల్లి

దుమ్ముగూడెం ప్రాజెక్టు పూర్తి చేయాలి


మాట్లాడుతున్న రాంబాబు

బోనకల్: దుమ్ముగూడెం ప్రాజెక్ట్‌ను యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసి గోదావరి జలాలను పాలేరులో కలపాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో తెలంగాణా సంఘం మండల సదస్సు మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గోదావరి జలాలను పాలేరులో కలపకుండా జిల్లా మీదుగా ఆంధ్రాలో కలిపేందుకు మంత్రులు కుట్ర పన్నుతున్నారని దీంతో జిల్లాకు నష్టం జరుగుతుందన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. సంఘం మండల కార్యదర్శిగా తుళ్లూరి రమేష్, అధ్యక్షుడిగా కొమ్మినేని నాగేశ్వరావుతో పాటు 21 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు నున్నా నాగేశ్వరరావు, కిలారు సురేష్, నాగేశ్వరరావు, శ్రీను, జొన్నలగడ్డ సునీత, ఉమ ఉన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

మధిర: ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు, వడ్రాణపు మధు డిమాండ్ చేశారు. మంగళవారం నాగవరప్పాడు, ఆత్కూరు గ్రామాల్లో పర్యటించి ఉపాధి పనుల వద్ద కూలీల మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

- **ఏన్కూరు:** ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి ఈనెల 30న కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ డిమాండ్ చేశారు. మండలంలోని మండలంలోని కేసుపల్లి, టీఎల్‌పేటలో ఉపాధి పని ప్రదేశాలను సందర్శించి కూలీలతో మాట్లాడారు. నాయకులు లెనిన్, రామచంద్రయ్య, కృష్ణారావు, జయరాజు, వెంకటయ్య పాల్గొన్నారు.
- **కొణిజర్ల:** ఉపాధి కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు రావడం లేదని తక్షణమే వేతనాలు విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తాళ్లపల్లి కృష్ణ డిమాండ్ చేశాడు. మండలంలో పర్యటించి ఉపాధి పనులను పరిశీలించారు. ప్రసాద్, బోయినపల్లి శ్రీనివాసరావు, సత్యనారాయణ, హరిచంద్, కనకయ్య, నాగయ్య, వెంకటేశ్వర్లు, నాగమణి, స్వప్న ఉన్నారు.
- **ముదిగొండ:** ఈనెల 30న కలెక్టర్ ముట్టడిని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని చిరుమర్రి, గోకినేపల్లిలో ఉపాధి పనులను సందర్శించి కూలీలతో మాట్లాడారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర శ్రీనివాస్, మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య, కోలేటి ఉపేందర్, రామయ్య, సామినేని రాంబాబు, పుల్లయ్య, గురవయ్య, రమేష్, రామారావు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

చింతకాని: మండలంలోని చిన్నమండవ ఏటి నుండి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గాంధీనగర్ కాలనీ వద్ద మంగళవారం పట్టుకొని సీజ్ చేశారు. ట్రాక్టర్ డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగుల్‌మీరా తెలిపారు.

సంక్షిప్తంగా..

బెట్టింగ్ యాప్స్‌ను నిషేధించాలి

ఎర్రుపాలెం: ప్రభుత్వం ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ను తక్షణమే నిషేధించాలని, గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాలు నిర్మూలించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు, సీపీఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 30 నుంచి డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని జమలాపురం నుంచి జిల్లావ్యాప్తంగా యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చింతనిప్పుల తరుణ్, సాయి, ఆంజనేయులు ప్రవీణ్, పవన్, కిరణ్, లక్ష్మణ్, తదితరులున్నారు.

మాజీ సర్పంచ్‌లు ముందస్తు అరెస్ట్


పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

కల్లూరురూరల్: తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు సాధించుకునేందుకు సర్పంచ్‌ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్ సెక్రటేరియట్‌కు వెళ్లాలని సిద్ధమవుతున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా మంగళవారం అరెస్ట్ చేశారు. బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. అరెస్టయిన వారిలో నందిగామ ప్రసాద్, కుక్క అర్జున్‌రావు, కువ్వారపు విజయరావు, పద్మప్రసాద్, గొల్లమండల ప్రసాద్, భూక్య మాన్సింగ్ ఉన్నారు.


చింతకానిలో..

- **చింతకాని:** హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాకు వెళ్లకుండా మండలంలో మాజీ సర్పంచ్‌లను ఎస్సై నాగుల్‌మీరా ముందస్తుగా అరెస్ట్ చేశారు. గురిజాల ఝాన్సీ, సురేష్, రాజేష్, కొండల్‌రావు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శుల నిరసన

ముదిగొండ: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం నిధులు రాక, సొంత ఖర్చులు భరిస్తున్న వాటికి వెంటనే బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు అనిల్, ఉపాధ్యక్షుడు విజయ రామారావు, జనరల్ సెక్రటరీ మరీదు రాధిక, కార్యదర్శులు మురళి, రామకృష్ణ, సురేష్, శ్రీనివాస్, లక్ష్మి, నగేష్ పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

సత్తుపల్లిటౌన్: ప్రాణాంతక వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించేందుకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పి.సీతారాం అన్నారు. ఈ మేరకు మంగళవారం సత్తుపల్లి ప్రభుత్వాస్పత్రిలో టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. గంగారం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ అవినాష్, సిబ్బంది పాల్గొన్నారు.

పనిచేసే అధికారికి ఎక్కడైనా గుర్తింపు

బోనకల్: విధి నిర్వాహణలో కష్టపడి పనిచేసే అధికారికి ఎక్కడైనా గుర్తింపు లభిస్తుందని తహసీల్దార్ రమాదేవి అన్నారు. ఈ మేరకు బోనకల్ తహసీల్దార్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న పున్నం చందర్‌కు మంగళవారం వీడ్కోలు సభ ఏర్పాటు చేసి తహసీల్దార్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఆర్ఐలు నవీన్, మైథిలీ, లక్ష్మణ్‌నాయక్, నాయకులు పైడిపల్లి కిశోర్, బందం నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీలు మోదుగు సుధీర్‌బాబు, బానోతు కొండ, మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, చేబ్రోలు మల్లికార్జున్, మండల కార్యదర్శులు యంగల ఆనందరావు, కిలారు సురేష్ పాల్గొన్నారు.

జనాభా ప్రకారం యూనిట్లు కేటాయించాలి

తల్లాడ: మండలంలో జనాభా దామాషా ప్రకారం రాజీవ్ యువవికాసం యూనిట్లు కేటాయించాలని మంగళవారం ఎంపీడీఓ సురేష్‌బాబుకు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి అందజేశారు. దారెల్లి వెంకటేశ్వర్‌రావు, ఎక్కిరాల నాగేశ్వరరావు, ఎక్కిరాల నాగరాజు, రాజు పాల్గొన్నారు. ఈ విషయమై ఎంపీడీఓ సురేష్‌బాబును వివరణ కోరగా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఎలాంటి అవకతవకలు జరగలేదన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

ముదిగొండ: ముదిగొండలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాల దుకాణాలను ఏఓ సరిత, టాస్క్‌ఫోర్స్ ఎస్సై అనంతరాములు మంగళవారం తనిఖీ చేశారు. దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లను, రికార్డులను వారు పరిశీలించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దుకాణాల ముందు స్టాక్ బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

ముదిగొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై భవిష్యత్‌లో పోరాటాలు నిర్వహించాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి భాస్కర్‌రావు అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం సామినేని రామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈనెల 30న వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలన్నారు. సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, నాయకులు ఉపేందర్, వేల్పుల భద్రయ్య, రాయల శ్రీనివాసరావు, మరికంటి వెంకన్న, మంకెన దామోదర్, బట్టు రాజు, మందరపు పద్మ, పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు


బస్టాండ్‌లో మజ్జిగ పంపిణీ

కల్లూరు: స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరు శ్రీవ్యాల్ జన్మదినం సందర్భంగా మంగళవారం పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాస్పత్రిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవ్యకాంత్ రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి మజ్జిగ పంపిణీ చేసారు. ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఈఓ నందిశెట్టి నాగేశ్వరరావు వలంటీర్ల ఆధ్వర్యంలో ఎంపీపీఎస్ స్కూల్‌లో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు.

పండిట్ నెహ్రూ జీవితం ఆదర్శం

- ఎమ్మెల్యే రాగమయి


సత్తుపల్లిటౌన్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాగమయి, నాయకులు

సత్తుపల్లిటౌన్: దేశ తొలి ప్రధాని దివంగత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. నెహ్రూ వర్ధంతి సందర్భంగా స్థానిక క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు గాదె చెన్నారావు, చల్లగుళ్ల నర్సింహారావు, ఎండి.కమల్‌పాషా, చళ్లగుండ్ల కృష్ణయ్య, పింగళి సామేలు, దూదిపాల రాంబాబు, రాంమ్మోహన్‌రెడ్డి, నాగభూషణం, రాంబాబు పాల్గొన్నారు.

తల్లాడ: మండలకేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయం వద్ద నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు భాస్కర్‌రావు, జమాల్, అజయ్, నల్లగట్ల శ్రీను, బుచ్చిబాబు, రవికిషోర్, రాజు ఉన్నారు.

వేంసూరు: మండలంలోని వెంకటాపురంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుచ్చాకాయల సోమిరెడ్డి, ఎండీ.ఫైజుద్దీన్, జంగా శ్రీనివాసరెడ్డి, గొర్ల సుధాకర్‌రెడ్డి, బండి వెంకటరెడ్డి, చిలుకూరి సత్యనారాయణరెడ్డి, పాల్గొన్నారు.

పెనుబల్లి: మండల కేంద్రంలోని రింగ్‌సెంటర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కీసరి శ్రీనివాసరెడ్డి, రాజబోయిన కోటేశ్వరరావు, ఈడా కమలాకర్, మేకతొట్టి కాంతయ్య, షేక్ బాషా, రమేష్, రాజా, చెన్నారావు, వెంకటేశ్వరరావు, కాసులు, గోదా చెన్నారావు ఉన్నారు.

పంట మార్పిడితో ప్రయోజనం


అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త రుక్మిణిదేవి

ఎర్రుపాలెం: పంట మార్పిడి చేస్తే అత్యంత ప్రయోజనం ఉంటుందని మధిర వ్యవసాయ పరిశోధన ప్రధాన శాస్త్రవేత్త రుక్మిణిదేవి అన్నారు. మండలంలోని మీనవోలు గ్రామంలోని రైతువేదిక కార్యాలయంలో మంగళవారం రైతుముంగిట్లో శాస్త్రవేతలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. యూరియాను విడతల వారీగా పంటకు వేసుకోవాలని, ఒకేసారి యూరియా వేస్తే పంటలకు అధిక చీడపీడలు ఆశించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేతలు భరత్, నాగస్వాతి, ఏఓ బి.సాయిశివ, ఏఈఓలు సింధూర్, కృష్ణకుమారి, తదితరులు ఉన్నారు.

సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలి


ముదిగొండ: విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏడీఏ, చైర్మన్

ముదిగొండ: రైతుల రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుపై దృష్టి సారించాలని ఏడీఏ విజయచంద్ర అన్నారు. ముదిగొండలో ఎల్ఎస్‌సీఎస్ కార్యాలయంలో మంగళవారం సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామితో కలిసి రైతులకు పచ్చిరొట్ట ఎరువులు పంపిణీ కార్యక్రమాన్ని పారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాయితీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువులు అందుబాటులో ఉన్నాయని, పచ్చిరొట్ట ఎరువుతో భూసారం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సరిత, సొసైటీ డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, బట్టు పురుషోత్తం, సీఈఓ వెంకటరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధంగా పచ్చిరొట్ట ఎరువులు

కారేపల్లి: మండలంలో వానకాలం 2025 సంవత్సరానికి గాను, రైతులకు సబ్సిడీ పై పచ్చిరొట్ట ఎరువులు పంపిణీకి జీలుగులు 250 క్వింటాళ్లు, జనుము 50క్వింటాళ్ల విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని ఏఓ బట్టు అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ.. 50 శాతం సబ్సిడీపై విత్తనాలు లభిస్తున్నాయని, రైతులు తమవెంట పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో సదరు ఏఈఓలను సంప్రదించి కూపన్లు పొందాలన్నారు. అనంతరం కూపన్‌తో కారేపల్లి సొసైటీ గోదాం (సంతగుడి) వద్ద పైకం చెల్లించి విత్తనాలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య


మధిర : మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రంజాన్

మధిర/బోనకల్/చింతకాని/కారేపల్లి: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, తద్వారా నాణ్యమైన ఉచిత విద్య అందుతుందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ రంజాన్ తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెంపునకు యూనియన్ ఆధ్వర్యాన చేపట్టిన ప్రచారజాత మంగళవారం మధిర, బోనకల్, చింతకాని, కారేపల్లి మండలాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులతో పాటు విశాలమైన తరగతి గదులు ఉంటాయని తెలిపారు. ఉచితంగా యూనిఫామ్, పాఠ్య, నోట్ పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈకార్యక్రమాల్లో యూనియన్ కార్యదర్శులు షేక్ నాగూర్ వలీ, రామకృష్ణ, డీఎస్.నాగేశ్వరరావుతో పాటు నాయకులు షేక్ ఇబ్రహీం, చెన్నయ్య, కొండలరావు, కృష్ణాంజనేయులు, శ్రీనివాసరావు, రమణ, నాగేశ్వరావు, రాజయ్య, వీరభద్రం, గుగులోతు రామకృష్ణ, సద్దాబాబు, శారద, చిన్న రంగారావు, గోపాల్‌రావు, పి.సురేష్, బి.మంగీలాల్, కృష్ణారావు, సంతులాల్, ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్‌కు నివాళి


కారేపల్లి: నివాళులర్పిస్తున్న నాయకులు


ఏన్కూరులో..

కారేపల్లి: వైరా మాజీ ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందడంతో పలువురు నివాళులర్పించారు. ఈ మేరకు కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో మదన్‌లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాంకుడోతు జగన్, హన్మకొండ రమేష్, డొంకెన రవీందర్, రాజేష్, భూక్యా చందూనాయక్, వెంకటేశ్వర్లు, మణికొండ నాగేశ్వరరావు, మారబోయిన రామచంద్రయ్య, కొనకండ్ల శ్రీకాంత్, రామారావు, జుంకీలాల్, వికాస్, రామకృష్ణ, రాములు, సమ్మయ్య పాల్గొన్నారు.

ఏన్కూరు: మండలంలోని పలు గ్రామాల్లో మదన్‌లాల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలు కొనియాడారు.

నేడు అవగాహన

పెనుబల్లి: మండలపరిధిలోని పెనుబల్లి, వియంబంజర్, రామచందర్‌రావు బంజర్, యడ్లబంజర్, గంగదేవిపాడు, లింగగూడెం గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు హౌసింగ్ ఏఈ కమల్ ప్రసాద్ తెలిపారు. పెనుబల్లి రైతువేదికలో జరిగే ఈ సదస్సుకు మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు తప్పక హాజరుకావాలని సూచించారు.